RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 144 పేజీలు - 08 మంగళవారం 21 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

## - వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

● వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం ● కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు ● రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం ● రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల ● 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం ● 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం ● మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం ● నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 20 :** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 మిగతా2లో...

## మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

● తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం ● రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం ● బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి ● పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ● జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**తొలి అక్షరం/జగిత్యాల,ఏప్రిల్ 20:** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సిపాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగు న్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరు న్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. మిగతా2లో...



## 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**తొలి అక్షరం/ఇరాన్,ఏప్రిల్ 20:**హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

## ప్రజలకు సేవచేయడమే బాబు తపన

● కొడుకు అయినందుకు గర్విస్తున్నా... ● ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి

● టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

## కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

● కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది? ● కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న ● సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం ● ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు ● బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం ● ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం

● మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**తొలి అక్షరం/కాళేశ్వరం,ఏప్రిల్ 20:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభి స్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టీ ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతినిధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...



## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

● అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 20:**భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...


2లో

## కావాలనే రేవంత్ సభకు పోటీ

- జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు


2లో

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- బస్సు బోల్తాపడి 15మంది మృతి



**తొలి అక్షరం/శ్రీనగర్,ఏప్రిల్ 20 :** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్-ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్అండ్‌టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహాన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి చేరిండు... జీవన్‌టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్‌రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్‌రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్-డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

**● ప్రజల ఆశలపై మట్టి కొట్టారు ● అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు ● హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**తొలి అక్షరం/ఖమ్మం,ఏప్రిల్ 20:** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు.

# సీఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపింది. తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# 'హర్మ్యూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మ్యూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మ్యూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్డ్‌డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదనిమండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టిండ్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

# కావాలనే రేవంత్ సభకు పోటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 20:** సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు.

# సిగ్నల్ ఏర్పాటు చేయండి...దారి వదలండి

**- జోనల్ కమిషనర్‌కు సాయిజెన్ వినతి**

**- సానుకూలంగా స్పందించిన రాధికా గుప్తా**

**- త్వరలోనే పరిష్కరిస్తామని హామీ**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్20:** నాచారం ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా రాఘవేంద్ర నగర్, కార్తికేయ నగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలపై సామాజిక కార్యకర్త సాయిజెన్ గళమెత్తారు. రోడ్డు మధ్యలో ఉన్న ఓపెనింగ్‌ను మూసివేయడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ సోమవారం జోనల్ కమిషనర్ రాధికా గుప్తాకు వినతి పత్రం అందజేశారు. **కిలోమీటర్ల కొద్దీ చుట్టుదారి:**నాచారం మెయిన్ రోడ్డులోని మహంకాళి ఆలయం వద్ద ఉన్న కటింగ్‌ను మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి కాలనీలకు వెళ్లాలంటే వాహనదారులు ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. ఈ ఒకటిన్నర కిలోమీటర్ల ప్రయాణం భారంగా మారడంతో, చాలామంది సమయం ఆదా చేసుకునేందుకు ప్రాణాలకు తెగించి రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో ప్రమాదాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం లేకపోవడంతో పరిస్థితిలో మార్పు రావడం లేదు. **అమలుకు నోచుకోని జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్ణయం** ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో గతంలోనే జోనల్ కమిషనర్, ట్రాఫిక్ అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. అప్పట్లో దారిని ఓపెన్ చేయాలని నిర్ణయించినప్పటికీ, అక్కడ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయకపోవడంతో ఆ నిర్ణయం కాగితాలకే పరిమితమైంది. సిగ్నల్ లేకపోతే ప్రమాదాలు మరింత పెరుగుతాయన్న ఉద్దేశంతో అధికారులు వెనకడుగు వేస్తున్నారు. **తక్షణమే సిగ్నల్ ఏర్పాటు చేయాలి:**రాఘవేంద్ర నగర్‌తో పాటు న్యూ రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, అన్నపూర్ణ కాలనీ, సాయి నగర్ వంటి ప్రధాన కాలనీల ప్రజల అవస్థలను సాయిజెన్ కమిషనర్‌కు వివరించారు. తక్షణమే ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి, దారిని పునరుద్ధరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సిగ్నల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, గుజ్జరి చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామంలో ఘనంగా 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం

**● ముఖ్య అతిథిగా మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 20:** మడిపల్లి గ్రామ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామస్తుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నుండి వచ్చే పోషక పదార్థాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని సర్పంచ్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇస్తూ,వారి ఆరోగ్య సంరక్షణలో బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి. అరుణమ్మ,ఎన్ ఉమాదేవి, డి. సుశీల, ఉదయశ్రీ,సుజాత,ఆశా కార్యకర్తలు ఉమ, ఉపేంద్ర, ఆయాలు సరిత, సామిలక్ష్మి మరియు సమ్మక్క పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గోసంరక్షణకు లక్ష రూపాయల భారీ విరాళం

**- గోశాల అవసరాల కోసం ట్రాక్టర్ కొనుగోలుకు ఆర్థిక సాయం**

**- వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ ఉదారత**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 20:** గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక, ధార్మిక బాధ్యత అని వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి గోశాల అవసరాల నిమిత్తం ఆయన రూ. 1,00,000 (లక్ష రూపాయల) భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని గోశాల నిర్వహణకు అవసరమైన ట్రాక్టర్ కొనుగోలు కోసం వినియోగించనున్నారు. ఈ సందర్భంగా గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రకృతిలో చెట్టూ చేమ, రాయి రప్పలను సైతం పూజించే సంస్కృతి మనదని, అయితే అన్నింటికంటే అగ్రస్థానం గోవుదేనని పేర్కొన్నారు. 33 కోట్ల దేవతలకు నిలయమైన గోమాతను పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ గోసంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లక్ష రూపాయల చెక్కును గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రా అశోక్ రెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు దాత వెంకటరమణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ ప్రొద్దుటూరు గౌరీశంకర్, వీడీజీ రామ ఉపేందర్, జెడ్ సీ 3 శ్రవణ్ కుమార్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారి కొండ్లె చంద్రయ్య, గోశాల ప్రధాన కార్యదర్శి నాల కృష్ణమూర్తి, కోశాధికారి ధార నాగ శివప్రసాద్, భాస్కర్ రెడ్డి, కే నాగేంద్ర చారి, పి. వెంకటేశ్వర్లు, పి. రుద్రదేవ్, డి. ప్రభావతి, టీ. కరుణ శ్రీ, ఎన్. అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిని ఆదర్శ గ్రామం దిశగా

# తీర్చిదిద్దుతున్నాం

**● గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం**

**● ముఖ్య అతిథులుగా తొర్రూర్ సిఐ గణేష్ ఎస్సై జి ఉపేందర్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 20:** గ్రామస్థుల భద్రత, క్రమశిక్షణే ధ్యేయంగా మడిపల్లి గ్రామాన్ని హెల్మెట్ రహిత అందరూ హెల్మెట్ ధరించేలా మరియు పూర్తి సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావాలని గ్రామ పాలకవర్గం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి తొర్రూరు సీఐ గణేష్,ఎస్ఐ జి. ఉపేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఐ గణేష్ మాట్లాడుతూ.. ప్రాణ రక్షణ కోసం ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్పంచ్ నలుగురి రామలింగం మాట్లాడుతూ. గ్రామ పాలకవర్గం, యువత సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ ప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్దల కాలనీలో తీరనున్న నీటి కష్టాలు బోర్ మంజూరు చేసిన ఎంపీ కడియం కావ్య

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో హరిపిరాలలో అభివృద్ధి పనులు వేగవంతం**

**హరిపిరాల గ్రామ అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేల అండ - కాంగ్రెస్ నాయకుల హర్షం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 20:** తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామ పరిధిలోని గద్దల కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఎంపీ నిధుల నుండి బోర్ మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, మరియు తొర్రూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి రెడ్డి సహకారంతో, మరియు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ బోర్ ను ప్రారంభం చేశారు. మరియు హరిపిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఈ సందర్భంగా హరిపిరాల గ్రామ ప్రజల తరపున మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తరపున ఎంపీ కడియం కావ్య కి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇప్పటికే కేటాయించిన నిధులతో జరుగుతున్న వివిధ పనులు కూడా త్వరలోనే పూర్తి అవుతాయని నాయకులు వెల్లడించారు. అలాగే గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను కూడా త్వరగా పూర్తి చేసే బాధ్యతను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీసుకుంటుందని వారు హామీ ఇచ్చారు. గ్రామస్థుల సహకారం కోరుతూ "హరిపిరాల గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని, మీ అందరి తోడ్పాటుతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందాం" అని నాయకులు పిలుపునిచ్చారు. అందరి కృషితో హరిపిరాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

# భవాని ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**

**- మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్.**





**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో నూతనంగా వైస్సార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన భవాని ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి భిక్షపతి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి –ప్రశాంత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,తాల్లూరి నర్సింహా స్వామి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దుడిమెట్ల రాజు, చల్లా రాగోతం రెడ్డి, కిషన్ రెడ్డి చల్లా పాపిరెడ్డి, గరికపాటి కృష్ణ రావు,మూసినా శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్అన్వర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,వార్డ్ సభ్యులు రామరావు శిరీష –రాము జెండా రవి మౌటం మౌనిక –కృష్ణశీ రాజు యాట శ్రావణి –వినీత్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్





**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణశీలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హై స్కూల్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం ని ప్రారంభించిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ పంచాయతీ సెక్రటరీ దయ్యాలా సదానందం,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దుడిమెట్ల రాజు,చల్లా రాగోతం రెడ్డి,గరికపాటి కృష్ణ రావు,మూసినా శ్రీనివాస్ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్,రావుల భాస్కర్ రెడ్డి, వార్డ్ సభ్యులు రామరావు శిరీష -రాము చల్ల విష్ణు రెడ్డి ముద్రబోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్ కందిక ఉమా,వెంకన్న జెండా రవి, మౌటం మౌనిక -కృష్ణశీ రాజు యాట శ్రావణి -వినీత్ కొత్తకొండ గణేష్ చల్లా కిషన్ రెడ్డి ఇదునూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు కుమార్తె నిచ్చితర్థ వేడుకకీ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వాదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ పట్టణంలో వాసవి ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు -లక్ష్మి దంపతుల కుమార్తె నీచ్చితర్థ వేడుకకీ హాజరై కాబోయే నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్,కొనిజెటి బిక్షపతి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,చల్లా శ్రీపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి,తాల్లూరి నర్సింహా స్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దుడిమెట్ల రాజు చల్లా రాగోతం రెడ్డి గరికపాటి కృష్ణ రావు మూసినా శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వార్డ్ సభ్యులు రామరావు శిరీష -రాము జెండా రవి మౌటం మౌనిక -కృష్ణశీ రాజు యాట శ్రావణి -వినీత్ ఇదునూరి ప్రభాకర్ వజ్రాల శేఖర్ రెడ్డి మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల వెంకట్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి మువ్వా వెంకటేష్ రెడ్డి కొల్లి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:** రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచులు నల్ల స్వామి చొప్పరి నరసింహ నాయకులు మంటి లింగస్వామి బొడ్డుఆల్లయ్య రవ్వ నరసింహ మందడి శ్రీధర్ రెడ్డి రాస వెంకటేశ్వర్లు చిన్నపాక శ్రీనివాసులు గర్దాస్ కరుణాకర్ బుర్ర శ్రీశైలం నల్ల సైదులు బొడ్డుపల్లి రాజు ఆవుల శ్రీధర్ మేడి కృష్ణ వంగాల యాదయ్య నారపాక రమేష్ వర్కల మల్లేష్ పోషబోయిన లింగయ్య బొల్లం నరసింహ వంగాల సాయికుమార్ గర్దాసు శ్రీకాంత్ పోషబోయిన నాగరాజు రమేష్ శ్రీను వెంకటేష్ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్ళినారు.టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బత్తుల . వెంకటేష్ లక్ష్మాపురం మాజీ ఉప సర్పంచ్ బత్తుల మహేష్ అశోక్ సురేష్ కిరణ్ మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

# చిరుమర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామన్నపేట మండల రిపోర్టర్స్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:** నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య 53వ పుట్టినరోజు సందర్భంగా నార్కట్పల్లిలోని వారి స్వగృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామన్నపేట మండల రిపోర్టర్స్ ఈ కార్యక్రమంలో తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ మన ప్రగతి రిపోర్టర్ కైరం కొండ సంతోష్ స్థానికం సీఈవో కొండ మల్లేష్ నవభారత్ రిపోర్టర్ నాగటి యాదయ్య స్థానికం చిట్యాల రిపోర్టర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని డాన్ బోస్కో పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ముందుగా అగ్ని ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అకస్మాత్తుగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి.ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.ముఖ్యంగా వేసవికాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ డి.రామ్ నర్సయ్య,అగ్నిమాపక సిబ్బంది మీర్జా షఫీ భేగ్,మహేశ్వరం పాండు, దావునూరి గోపాల్,చలమల్ల మధు మరియు పాఠశాల కరస్పాండెంట్ జానీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సంక్షేమ సంక్షేమ వారోత్సవాలు..

**• పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్,ఏప్రిల్ 20:**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యాసంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి.మహబూబాబాద్ జిల్లా గూడూరు మరిమిట్టా మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం (బాలికలు) లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు.వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, డైట్ నేను ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, విద్యతోపాటు క్రీడా మానసిక వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇప్పించాలని, సమ్మర్ క్యాంపు ల ద్వారా పిల్లలకు క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు.అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోకలెక్టర్ వెంట గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి



**తొలి అక్షరం/ మేడిపల్లి/ ఏప్రిల్ 20:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చాలని మాజీ కౌన్సిలర్ మల్లేష్ కోరారు. ఈ మేరకు సోమవారం డిప్యూటీ కమిషనర్ వాణి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ఘట్కేసర్ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతుందని, ఫలితంగా ప్రజలు బిందెడు నీళ్లు కోసం నానా తంటాలు పడుతున్నారని తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాటర్ బోర్డ్ అధికారులు మున్సిపల్ అధికారులు నీటి సమస్యపై దృష్టి సారించాలని, నీటి సమస్య తీరే వరకు ట్యాంకుల ద్వారా వాడవాడకు నీటిని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోచిత్తారి యాదవ్. మోతుపల్లి శీను. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:**ఆర్. బి. ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నక్క దశరథ - కమలమ్మ కుమారుడి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేసిన ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,సింగణబోయిన జంగయ్య, మంటి లింగస్వామి,రవ్వ నర్సింహా, ఎర్రబోయిన స్వామి,నీరుడు నరేష్,తదితరులు పాల్గొన్నారు

# ఉత్త టూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించిన కోళ్ల రామకృష్ణ సర్పంచ్ ఉత్తటూరు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 20:**రామన్నపేట మండలం ఉత్త టూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్నాటి స్వామి గ్రామ సర్పంచ్ కోళ్ల రామకృష్ణ ఉప సర్పంచ్ జెట్టి కృష్ణ సంఘ బంధం అధ్యక్షురాలు చెరుకు వసంత వార్డు సభ్యులు పోతుల మత్స్యగిరి మేడి నరసింహ మల్లెబోయిన నరసింహ మాజీ సర్పంచ్ జంగిలి అంజయ్య జెట్టి బాల మల్లయ్య గ్రామస్తులు జంగిలి ఐలమ్మ మేడి శ్రీనివాసులు దాసరి లింగయ్య జంగిలి మల్లయ్య పాల్గొన్నారుద.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తొలి అక్షరం/మహబూబాబాద్, ఏప్రిల్ 20:** ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఉప్పరిగూడెం గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్, గోపతండ సర్పంచ్ బికునాయక్, సర్పంచ్ శివ, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో నూతన అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 20:** షాద్ నగర్ తాలూకా నూతన అధ్యక్షత కార్యదర్శులగా ఎన్నికైన జక్కుల శ్రీనివాస్, పోలే శ్రీహరి లను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు మరియు ప్రజలకు వారధిగా ఉండి ఎల్లవేళలా సేవలందించాలని ఆకాంక్షించారు. వీరు మునుముందు ప్రజా జీవితంలో మరెన్నో పదవులను అధిరోహించాలని కోరారు. టీజేఎస్ తాలూకా అధ్యక్షుడు ఎం జనార్ధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, తాలూకా కన్వీనర్ నక్క బాలరాజ్, ట్రెజరర్ గొర్ల రాము, సిఐటియు రాజు నాయక్, బాదేపల్లి సిద్దార్థ, యుటిఎఫ్ బిజిలి సత్యం, భీష్వ కృష్ణయ్య, బెన్నూరి రమేష్, మందారం నరసింహులు, బూర్గుల రఘు, రవీందర్, ఆర్టీసీ అర్జున్ కుమార్, ఆర్టీసీ నర్సింలు, చంద్రకాంత్ సుధాకర్ గౌడ్, రాజు గౌడ్, శ్రీను, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ అధికారిక పర్యటనకు మంత్రి నారాయణ

## మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం ఫోరం..

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ.

**తొలి అక్షరం/అమరావతి ఏప్రిల్ 20:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు సింగపూర్ చేరుకున్నారు. సింగపూర్ విమానాశ్రయంలో మంత్రి నారాయణకు సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి ని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సింగపూర్ తెలుగుదేశం ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోరమ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు రాష్ట్రాభివృద్ధిపై చూపుతున్న ఆసక్తి, అనుబంధం ప్రశంసనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఏకతాటిపై నిలిచి రాష్ట్ర పురోగతికి తోడ్పడటం ఆనందదాయకమని తెలిపారు. రేపటి నుంచి సింగపూర్ ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొననున్నారు.

# యోగంతో వృద్ధులలో నూతన ఉత్తేజం.. నేహా మార్గదర్శకత్వంలో 'సహాయ' సేవా


- సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్య చైతన్య శిబిరం
- వృద్ధులకు ప్రత్యేక యోగ శిక్షణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 20:** వయసు పైబడిన వారిలో శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించే లక్ష్యంతో మియాపూర్‌లోని లిసహాయ ఫౌండేషన్‌లి ప్రాంగణంలో ప్రత్యేక యోగ శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ అధినేత లిరఘులి నేతృత్వంలో ప్రముఖ యోగ శిక్షకురాలు లినేహాలి పర్యవేక్షణలో వృద్ధులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారుఈ సందర్భంగా యోగ టీచర్ నేహా మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఎదురయ్యే కీళ్ల నొప్పులు, శ్వాసకోస సమస్యలు మరియు ఒత్తిడిని అధిగమించడానికి యోగ ఒక దివ్యౌషధమని పేర్కొన్నారు. సరైన శ్వాసక్రియ, ప్రాణాయామం ద్వారా శరీరంలోని రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతిరోజూ యోగ సాధన చేయడం వల్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని ఆమె వివరించారు. ఫౌండేషన్ అధినేత రఘు మాట్లాడుతూ.. "వృద్ధులు కేవలం విశ్రాంతికే పరిమితం కాకుండా, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నదే మా సంకల్పం. వారిలో నూతన జీవం నింపేందుకే ఈ ఆరోగ్య చైతన్య కార్యక్రమాన్ని చేపట్టాం. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తాం" అని తెలిపారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో రేపు మహా అన్నదానం

- భక్తి, సేవా భావాల కలయికగా విశేష కార్యక్రమం
- నరేందర్‌ప్రత్యూష, ధ్రువన్‌ఐశ్వర్య దాతృత్వంతో అన్నప్రసాద వితరణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 20:** భక్తి పరవశంతో నిండిన వాతావరణంలో, స్థానిక శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణం ఈరోజు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడనుంది. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పుణ్యకార్యక్రమానికి దాతలుగా ముందుకు వచ్చిన నరేందర్‌ప్రత్యూష మరియు ధ్రువన్‌ఐశ్వర్య తమ సేవా సంకల్పంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఉదయం జరిగే విశేష పూజలు, అర్చనలు అనంతరం, ఆలయానికి విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం నుంచి అన్నప్రసాద వితరణ ప్రారంభం కానుంది. లోకక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దాతలు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ మహత్తర అన్నదాన కార్యక్రమంలో నిజాంపేట్ పరిసర ప్రాంతాల భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

# "ఫిజిక్స్ వాలా" విద్యాపీఠ్ హనుమకొండ బ్రాంచ్ ప్రారంభోత్సవం

- క్లాస్‌రూమ్ బోధనతో పాటు ఫిజిక్స్ వాలా ఆప్ ద్వారా లెక్చర్స్ అప్‌లోడ్
- విద్యార్థులు తమ సందేహాలను 24 గంటలపాటు క్లియర్ చేసుకునే సౌకర్యం







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన "ఫిజిక్స్ వాలా" విద్యాపీఠ్ (ఐ ఐ టి – జే ఈ ఈ, నీట్, ఫౌండేషన్ ) హనుమకొండలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్, ఎన్ ఐ టి వరంగల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆయన విద్యార్థులకు నాణ్యమైన విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అత్యుత్తమ ఫ్యాకల్టీ, ఆధునిక సౌకర్యాలు, ప్రణాళికాబద్ధమైన బోధనతో ఈ బ్రాంచ్ ప్రత్యేకంగా నిలువాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో అమిత్ రాథోర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫిజిక్స్ వాలా సెంట్రల్, పాల్గొని క్లాస్ రూమ్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లో ఉన్నట్లే, ఇక్కడ కూడా ఐ ఐ టి జే ఈ ఈ, నీట్, ఫౌండేషన్ కోర్సు తీసుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సంస్థ కట్టుబడి ఉంది అని తెలిపినారు. సంస్థ సి ఈ ఓ డా. ఇరుకుల్ల మునీందర్ ఆధ్వర్యంలో, క్లాస్‌రూమ్ బోధనతో పాటు ఫిజిక్స్ వాలా ఆప్ ద్వారా లెక్చర్స్ అప్‌లోడ్ చేయబడతాయి. విద్యార్థులు తమ సందేహాలను 24 గంటలపాటు క్లియర్ చేసుకునే సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది అని తెలిపినారు. ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయుటలో ప్రముఖ పాత్ర వహించిన శ్రేయోభిలాషులకు తల్లిదండ్రులకు, విద్యార్థులకు, మిత్రులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# విద్యాకుసుమం వెంకట్రాం నర్సయ్య సేవలు చిరస్మరణీయం: మాజీ ఎంపీపీ వెంకట స్వామి

- 40 ఏళ్ల అక్షర యజ్ఞం.. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి - సమ్మిగౌడ్
- గురువంటే చీకటి వెంకట్రాం నర్సయ్యే: మండల గౌడ సంగం నాయకులు ..




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 20:** అక్షరమే ఆయుధంగా, విద్యాబోధనే శ్వాసగా నాలుగు దశాబ్దాల పాటు విద్యాక్షేత్రంలో అలుపెరగని సేవలు అందించిన విద్యావేత్త, అజాతశత్రువు చీకటి వెంకట్రాం నర్సయ్య (జీవశాస్త్ర ఉపాధ్యాయులు)కు కేసముద్రం మండల గౌడ సంఘం నాయకులు సోమవారం కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన సభ'లో ఆయనను శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు. ఈ సభలో మాజీ మండల అధ్యక్షులు శ్రీ పెరంబూదురు వెంకటస్వామి గారు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు మాట్లాడుతూ ..."చీకటి వెంకట్రాం నర్సన్న చీకటిని చీల్చి వెలుగును ప్రసాదించేవాడే గురువు..అలాంటి పేరును సార్థకం చేసుకుంటూ, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన మహోన్నత వ్యక్తి చీకటి వెంకట్రాం నర్సయ్య. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఆయన కేవలం పాఠాలు చెప్పలేదు, క్రమశిక్షణతో కూడిన పౌరులను తీర్చిదిద్దారు. 'గురుదేవోభవ' అనే మాటకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనం. వృత్తి పట్ల ఆయన చూపిన నిబద్ధత, విద్యార్థుల పట్ల చూపిన వాత్సల్యం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం. ఆయన పదవీ విరమణ పొందుతున్నారంటే అది కేవలం విద్యా రంగానికి ఒక సాంకేతిక విరమణ మాత్రమే, కానీ మన హృదయాల నుండి, సమాజ సేవ నుండి ఆయనకు ఎన్నటికీ విరమణ లేదు. నర్సయ్య తన శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను. సమాజ హితం కోసం ఆయన సలహాలు మాకు ఎప్పుడూ దిశానిర్దేశం కావాలి." అని అన్నారు స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకన్న గౌడ్, అల్లం వెంకన్న, వెంకన్న ముదిరాజ్, కేసముద్రం గ్రామీణ మాజీ సర్పంచ్ మరియు కేజీఎస్ఎస్ అధ్యక్షులు రడం వెంకన్న గౌడ్, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ దయాకర్ గౌడ్, ప్రముఖ విద్యావేత్త మోడెం రవీందర్ గౌడ్, కేజీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి వేలాద్రి గౌడ్, పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొని నర్సయ్యను ఘనంగా సన్మానించి, వారి సేవలను వేనోళ్ల కొనియాడారు.

# ఘనంగా కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 20:** కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీస్సులతో, వారి మార్గనిర్దేశంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునిగంటి వెంకన్న, ఉపసర్పంచ్ మచ్చ శోభ, వార్డు మెంబర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలెంల ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కనుక అంజయ్య, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఆధ్యాత్మికంగా వానరాశి జగన్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 20:** జర్నలిస్టు మరియు చెస్ మాస్టర్ వానరాశి జగన్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని యాదగిరిగుట్టలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమై, వేద మంత్రాల నడుమ సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా జరిగింది. పూజలో గణపతి పూజ, కలశ స్థాపన, స్వామి వారి కథా పారాయణం వంటి కార్యక్రమాలు భక్తి పరవశంతో సాగాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దంపతులు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక దర్శనం పొందారు. స్వామివారి సన్నిధిలో కుటుంబ సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. పలువురు మిత్రులు, ఆత్మీయులు వానరాశి జగన్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు

**రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి నియామకం..**

**వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ దినపత్రిక జర్నలిస్టులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 20:** రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని సోమవారం ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డికి అవకాశం దక్కింది. తనకు రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఐ అండ్ పిఆర్ కమీషనర్ ప్రియాంక, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.



# కళారత్న జాతీయ అవార్డు అందుకున్న సదుల ఆంజనేయులు

**● బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా కళారత్న అవార్డు అందజేత**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 20:** సదుల ఆంజనేయులు దేవునిపల్లి గ్రామం, ఫరూక్ నగర్ మండలం షాద్ నగర్ నియోజకవర్గం నుండి కళా రత్న జాతీయ అవార్డుకు ఎంపిక.. హైదరాబాద్ లో సుందరయ్య కళా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన వేదికలో అవార్డుల ప్రదానోత్సవం, రావణ బ్రాహ్మ వేషధారణతో వేదికను అబ్బుర పరిచిన ఆంజనేయులు కళారత్న జాతీయ అవార్డుకు ఆంజనేయులు నిజమైన అర్హుడని కొనియాడిన వక్తలు కళారంగంలోనే కాకుండా బండారి శతకం పుస్తక రచయితగా వేదిక ద్వారా పరిచయం బండారి శతకం పుస్తకాన్ని నల్లా రాధాకృష్ణ అలాగే పలువురు వక్తలు ప్రముఖుల చేతుల మీదుగా కళా, సాహిత్య అభిమానుల ముందు అందరికీ పరిచయం చేసి అందించిన రచయిత ఆంజనేయులు రచయిత , సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత సదుల ఆంజనేయులును శాలువాతో అలాగే అవార్డుతో ఘనంగా సన్మానించిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతం, స్టేట్ కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్ , అవార్డుల కమిటీ రాష్ట్ర సభ్యులు సీనియర్ జర్నలిస్టు కడమంచి ఆనంద్, అలాగే తూర్పటి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ:

# సేవా గుణాన్ని చాటుకున్న నీల రవీందర్

**తొలి అక్షరం/ షాద్ నగర్, ఏప్రిల్ 20:** ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ పేర్కొన్నారు. అక్షయ తృతీయ మరియు బసవ జయంతి పర్వదినాలను పురస్కరించుకుని, షాద్ నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కొనసాగుతున్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆర్థిక సహకారం అందించి మజ్జిగ వితరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గందే సురేష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని, నీల రవీందర్ వంటి వారు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం హర్షణీయమని కొనియాడారు. **క్లబ్ బాధ్యుల ఆధ్వర్యంలో క్రమశిక్షణతో నిర్వహణ** వాసవి క్లబ్ షాద్ నగర్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ గా జవాడ యశ్వంత్ రాజ్ మరియు కోశాధికారి సోమ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో జరిగింది. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, వాహనదారులకు పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, ఏఎమ్ఎఫ్ నాగులు , ఏడీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఫరూక్ నగర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్ పర్సన్ కల్వ మాణిక్యం, మాజీ అధ్యక్షులు అనుమారీ మురళీధర్, డిస్ట్రిక్ట్ మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్ గడ్డం ఆంజనేయులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. శివ కరుణాకర్, గుండ్ల ప్రకాష్, మంచిని రవి, నక్క నరసింహులు తదితరులు పాల్గొని పంపిణీలో పాలుపంచుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో వాసవి క్లబ్ చేస్తున్న ఈ కృషిని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అభినందిస్తున్నారు.




# చెల్లెమ్మా... ఇదిగో ఇందిరమ్మ..ఇల్లు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జిల్లేడు చౌదరిగుడా మండలంలో**

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు**

**దగ్గరుండి గృహప్రవేశం చేయించిన ఎమ్మెల్యే..**

**నూతన దంపతులకు వస్త్రాలు పెట్టి శుభాకాంక్షలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 20:** చెల్లెమ్మా.. ఇదిగో ఇందిరమ్మ.. అంటూ సోదర భావాన్ని చాటుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడుగు ముందుకు వేశారు.. జిల్లేడు చౌదరిగుడా మండలంలో జాకారం గ్రామంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరైన ఐదు ఇందిరమ్మ ఇండ్లను అందించారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన దంపతులకు కొత్త బట్టలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని జాకారం గ్రామంలో 5, వచ్చా తండాలో ఒక ఇంటికి ఆయన గృహప్రవేశం చేశారు. పూజా కార్యక్రమాల మధ్య పండగ వాతావరణం లో ఈ కార్యక్రమం జరిగింది. కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇంటిని అందుకున్న ఇందిరమ్మ ఇంటిని పొందిన దారులను అభినందించారు. నియోజకవర్గ నిర్మూలలా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన గృహప్రవేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లేడు చౌదరిగుడా మండలంలో కూడా ఈ కార్యక్రమాలు సోమవారం జరగడం విశేషం.

**సొంతంటి కల నెరవేర్చేది కాంగ్రెస్ మాత్రమే: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

ఆనాటి ఇందిరాగాంధీ కాలం నుంచి నేటి వరకు నిరుపేదలకు పక్కా ఇల్లు అందిస్తున్న ఘనత తమదేనని అన్నారు. భవిష్యత్తులోనూ అరకులందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇండ్లు చక చకా పూర్తి చేస్తున్నామన్నారు. జాకారం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కేకే కృష్ణ, సర్పంచులు రామచందర్, శివ, చందు, సలీం, ఆంజనేయులు, పాపయ్య, నీలయ్య యాదయ్య, గోవర్ధన్, మల్లేష్, జంగయ్య,రవి, రజిత ,నరసింహులు, మల్లయ్య, వెంకటయ్య, వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుభిక్షంగా వర్ధిల్లాలి


- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **మొగలిగిద్దలో ఘనంగా కూట మైసమ్మ బొడ్రాయి పండుగ వేడుకలు**
- **హాజరైన ఎమ్మెల్యే తదితర కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 20:** మొగలిగిద్ద గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అమ్మవారిని కోరారు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో కొలువైన శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారిని సోమవారం మైసమ్మ బొడ్రాయి పండుగ వేడుకల సందర్భంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు తదితరులు ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుభిక్షంగా వర్ధిల్లాలని ఆ చల్లని తల్లిని మనస్ఫూర్తిగా వేడుకున్నాను అని ఎమ్మెల్యే మీడియాతో తెలిపారు. కోట మైసమ్మ బొడ్రాయి పండుగ కీ హాజరైన వీర్లపల్లి శంకర్ అన్న ఈ కార్యక్రమంలో, గుట్ట రాజ్,మొగలిగిద్ద మాజీ ఎంపిటిసి శ్రీశైలం, సురేందర్, విజయ్ కుమార్ గౌడ్, పటాన్ పాషా, డీలర్ మల్లేష్, అమృత్ సాగర్, సాయి గౌడ్, బ్యాగరి వెంకటేష్, రవి కుమార్, బాలకృష్ణ గౌడ్, ఈగ మల్లేష్, రాకేష్, మాలి, అనుమారి వెంకటయ్య, మరి గ్రామస్తులు పాల్గొన్నారు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, పిఎసిఎస్ దామోదర్ రెడ్డి, కేకే కృష్ణ, తిరుపతి రెడ్డి, మాధవులు, తుంపల్లి సర్పంచ్ రామ చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.



# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!



పంజాబ్ కింగ్స్ ) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్ధం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది. ఆసియా గేమ్స్, భారత్ వర్సెస్ వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనున్నాయి. అందుకే రెండు వేర్వేరు టీ20 జట్లు ఆడేలా మేం ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం ఇప్పటి నుంచే 30-35 మంది క్రికెటర్ల బృందాన్ని అందుబాటులో ఉంచుకోవడం ముఖ్యం. అప్‌కమింగ్ ఐర్లాండ్ టూర్‌తో పాటు యూకే పర్యటనలకు సాధారణంగా వెళ్లే దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. ఇదే విధానం ఆసియా క్రీడలకు కూడా కొనసాగుతుంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు ప్రియాంశ్ ఆర్య, అనుకుల్ రాయ్, శశాంక్ సింగ్, అంగ్‌క్రిష్ రఘు వంశీలకు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారు.

# అర్ష్‌దీప్ సింగ్‌ను హగ్ చేసుకున్న ప్రీతి జింటా





ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. ఈ విజయం తర్వాత మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆ జట్టు సహ యజమాని ప్రీతి జింటా మధ్య జరిగిన ఓ ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో వచ్చిన ప్రీతి జింటా.. తన జట్టు ఆటగాళ్లను అభినందిస్తూ ఉత్సాహపరిచారు. ఈక్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌ను చూసిన ప్రీతి.. తన సంతోషాన్ని ఆపుకోలేక అతడిని ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఈ తరుణంలో అర్ష్ దీప్ సింగ్ ఎగిరి గంతేయడంతో అక్కడ ఉన్న జట్టు సభ్యులతో పాటు ప్రీతి జింటా కూడా ఆశ్చర్యపోయింది. అర్ష్‌దీప్ కూడా తన యజమాని అభినందనలకు ఎంతో ఉత్సాహంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ అనుబంధం, గౌరవం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ వీడియోలో పంజాబ్ కింగ్స్ జట్టు సభ్యులందరూ కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్ తనదైన శైలిలో చిందులు వేస్తూ, చేతులెత్తి గెలుపు కేకలు వేస్తూ కెమెరాకు చిక్కాడు. పంజాబ్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్ల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణమే వారి విజయాల రహస్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్.. ఇదే ఊపుతో ముందుకు సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రీతి జింటా తన జట్టుకు అందించే నైతిక మద్దతు, ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ఈ వైరల్ వీడియో ద్వారా మరోసారి స్పష్టమైంది.

# సునీల్ నరైన్‌ను ఉతికేశాడు



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అరాచకం సృష్టిస్తున్నాడు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ సంచలనం సృష్టించిన రికార్డు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. కేవలం 28 బంతుల్లో 46 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కూడా సాధ్యం కాని రీతిలో సునీల్ నరైన్‌ను ఉతికేశాడు.సాధారణంగా ఐపీఎల్‌లో సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ప్రపంచ స్థాయి బ్యాటర్లు కూడా వణికిపోతుంటారు. విరాట్ కోహ్లీ 17 ఇన్నింగ్స్‌ల్లో, రోహిత్ శర్మ 22 ఇన్నింగ్స్‌ల్లో సునీల్ నరైన్ బౌలింగ్‌లో కేవలం రెండేసి సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. కానీ 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన కెరీర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొన్న మొదటి ఇన్నింగ్స్‌లోనే.. అది కూడా ఎదుర్కొన్న రెండో బంతికే భారీ సిక్సర్ బాదాడు. దిగ్గజాలకు ఏళ్ల సమయం పట్టిన పనిని.. ఈ 15 ఏళ్ల కుర్రాడు సెకన్ల వ్యవధిలో పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ సూర్యవంశీ తన ముందు ఎంతటి బౌలర్ ఉన్నా సరే.. ఎదుర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదడం అతడి స్టైల్. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, మహ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్లు వేసిన తొలి బంతినే ఫోర్ లేదా సిక్సర్‌గా మలచి తన భయం లేని తత్వాన్ని చాటుకున్నాడు.

# రియాన్ పరాగ్ బుర్ర లేని ఆలోచనలు

## టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. రాజస్థాన్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతున్న తరుణంలో ఆ జట్టు కెప్టెన్ నిర్ణయాలపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ ఓటమికి రియాన్ పరాగ్ అనుసరించిన వ్యూహాలే కారణమని అశ్విన్ విశ్లేషించాడు. ముఖ్యంగా జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను రియాన్ పరాగ్ వినియోగించుకుంటున్న తీరును ఆయన తప్పుబట్టాడు. జడేజా వంటి ప్రపంచ స్థాయి బౌలర్‌పై కెప్టెన్‌కు నమ్మకం లేకపోవడం రాజస్థాన్ పాలిట శాపంగా మారిందని అశ్విన్ పేర్కొన్నాడు. కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. కేవలం 3 ఓవర్లలో 8 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. రవీంద్ర జడేజా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ.. అతనికి తన కోటాలోని నాలుగో ఓవర్ వేసే అవకాశం ఇవ్వకపోవడం అశ్విన్‌ను ఆశ్చర్యపరిచింది. క్రీజులో ఇద్దరు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారనే కారణంతో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అయిన రవీంద్ర జడేజాను పక్కన పెట్టడం రియాన్ పరాగ్ చేసిన అతిపెద్ద తప్పు అని అశ్విన్ విమర్శించాడు. “డేటా, గణాంకాలను చూడటం మంచిదే కానీ, మ్యాచ్ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోవాలి. జడేజా ఇప్పటికే అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పుడు, కేవలం బ్యాటర్లు ఎడమచేతి వాటం వారనే ఒకే ఒక్క కారణంతో అతనికి బౌలింగ్ ఇవ్వకపోవడం పరాగ్ అపరిపక్వతను సూచిస్తుంది. జడేజా కంటే తానూ లేదా రవి బిష్ణోయ్ మెరుగ్గా బౌలింగ్ చేయగలనని పరాగ్ అనుకోవడం హాస్యాస్పదం” అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఎద్దేవా చేశాడు. ఇలాంటి నిర్ణయాలు బౌలింగ్ యూనిట్ మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు.అనుభవం లేని బ్రిజేష్ శర్మకు 18వ, 20వ ఓవర్లు ఇవ్వడాన్ని కూడా అశ్విన్ తప్పుబట్టాడు. క్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ అనుభవం ఉన్న జడేజాకు అవకాశం ఇచ్చి ఉంటే మ్యాచ్ ఫలితం రాజస్థాన్‌కు అనుకూలంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. “బ్యాటర్ల విషయంలో ఇలాంటి వివక్ష చూపిస్తారా ఫామ్‌లో లేకపోయినా కీలక బ్యాటర్లను బ్యాటింగ్‌కు పంపకుండా ఉంటారా మరి బౌలర్ల విషయంలోనే ఎందుకు ఈ నిబంధనలు” అని అశ్విన్ ఘాటుగా ప్రశ్నించాడు. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఆటగాళ్ల ప్రతిభ, అనుభవంపై నమ్మకం ఉంచాలని అశ్విన్ హితవు పలికాడు.

# రహానే ఖాతాలో చెత్త రికార్డు..



అజింక్య రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026లో ఎట్టకేలకు తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ కెప్టెన్ రహానే, టిమ్ సీఫెర్ట్ రూపంలో ఇద్దరు ఓపెనర్లు ఖాతా కూడా తెరవలేకపోయారు. 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్‌కతా కష్టాల్లో పడింది. అయితే రింకూ సింగ్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కోల్‌కతాను ఓడిపోయే మ్యాచ్‌లో గెలిపించి తొలి విజయాన్ని అందించింది. కానీ ఈ మ్యాచ్‌లో రహానే పేరిట ఒక దారుణమైన రికార్డు నమోదైంది. ఓవైపు జట్టు వరుస ఓటములు, మరోవైపు బ్యాటర్‌గా సైతం రహానే విఫలం కావడం విమర్శలకు దారితీస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా నిలిచాడు. రహానే ఇప్పటి వరకు మొత్తం 12 సార్లు డక్ అవుట్ అయ్యారు. దీనికి ముందు మ్యాచ్‌లో ఆయన 11 సార్లు ఓపెనర్‌గా సున్నాకే అవుట్ అయి, పార్థివ్ పటేల్ రికార్డును సమం చేశారు. రాజస్తాన్‌తో మ్యాచ్‌లో డకౌట్‌తో అత్యధిక డకౌట్లు అయిన ఓపెనర్‌గా చెత్త రికార్డును రహానే మూటకట్టుకున్నాడు. అజింక్యా రహానే ఈ ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో 67 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినా ఆ మ్యాచ్‌లో కోల్‌కతా ఓడిపోయింది. ఆ తర్వాత ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో 4 సార్లు రహానే రెండంకెల స్కోరును కూడా అందుకోలేకపోయాడు. రాజస్థాన్ కంటే ముందు గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే ఖాతా తెవరకుండానే సున్నాకే అవుట్ అయ్యాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు జరిగిన 7 మ్యాచ్‌ల్లో రహానే 152 పరుగులు చేశారు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కేవలం 155 పరుగులు మాత్రమే చేసింది. . వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, కార్తీక్ త్యాగి 4 ఓవర్లలో 22 పరుగులిచ్చి 3 వికెట్లతో రాణించాడు. సునీల్ నరైన్ 2 వికెట్లు పడగొట్టాడు. టార్గెట్ ఛేదించే క్రమంలో కేకేఆర్ ఆరంభం చాలా దారుణంగా సాగింది. మొదటి ఓవర్‌లో టిమ్ సీఫెర్ట్ (0), రెండో ఓవర్‌లో అజింక్యా రహానే (0) డకౌట్ అయ్యారు. ఆ తర్వాత ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ (10) కూడా తక్కువ స్కోరుకే వికెట్ సమర్పించుకున్నాడు. కామెరూన్ గ్రీన్ (27), రోవ్‌మన్ పావెల్ (23) ఆదుకునే ప్రయత్నం చేశారు. రమణ్‌దీప్ సింగ్ (10) కూడా త్వరగానే అవుటయ్యాడు. 13.3 ఓవర్లలో జట్టు 6వ వికెట్ కోల్పోయినప్పుడు స్కోరు 85 పరుగులు మాత్రమే. దాంతో కోల్‌కతా జట్టుకు రమో ఓటమి తప్పదని అంతా అనుకున్నారు. అప్పుడు రింకూ సింగ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది ఓడిపోయే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను గెలిపించి కేకేఆర్ కు తొలి విజయాన్ని అందించాడు. రింకూ 34 బంతుల్లో 2 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 53 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అనుకూల్ రాయ్ అతడికి సహకరిస్తూ 16 బంతుల్లో 29 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఉత్కంఠపోరులో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం



## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. ‘టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.’అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతామని చెప్పాడు.

# ఆపద్బాంధవుడు చిరంజీవి..

## రెండు కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి.

వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.

చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.




# రేసింగ్ ట్రాక్‌పై హీరో అజిత్ సత్తా..

## బెల్జియంలో రెండో స్థానంలో టీం!

ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ సహ యజమానిగా ఉన్న రేసింగ్ టీం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. బెల్జియంలోని ప్రఖ్యాత స్పే ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన మిచెలిన్ 12ఎ రేసులో 'అజిత్ కుమార్ రేసింగ్ బై రెడ్ యాంట్' టీం రెండో స్థానంలో నిలిచి పోడియంను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు. 2025 మిచెలిన్ 24ఎ సిరీస్ యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ పోటీ జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు భాగాలుగా నిర్వహించిన ఈ 12 గంటల ఎండ్యూరెన్స్ రేసులో అజిత్ టీం 992–ూవీ క్లాస్‌లో బరిలోకి దిగింది. అజిత్ కుమార్‌తో పాటు ఫ్రాన్స్‌కు చెందిన ఫాబియన్ డ్యూఫియక్స్, బెల్జియంకు చెందిన మాథ్యూ విన్సెంట్ ఆర్ డెట్రీ డ్రైవర్లుగా వ్యవహరించారు. వీరు నడిపిన చ901 పోర్షే 911 +ు3 కప్ (992) కారు రేసులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

ఈ 2025 సీజన్‌లో అజిత్ రేసింగ్ టీం పోడియం ఫినిష్ సాధించడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇంతకుముందు దుబాయ్‌లో జరిగిన 24ఎ రేసులో, ఇటలీలోని ముగెల్లోలో జరిగిన 12ఎ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బెల్జియంలో రెండో స్థానాన్ని సాధించి తమ నిలకడైన ప్రదర్శనను కొనసాగించింది. ఈ విజయంపై అజిత్ మేనేజర్ సురేష్ చంద్ర స్పందిస్తూ, "భారత మోటార్‌స్పోర్ట్స్‌కు ఇది గర్వకారణమైన క్షణం. ప్రతిష్టాత్మక స్పే సర్క్యూట్‌లో అజిత్, అతని బృందం అద్భుతమైనూ2 పోడియం ఫినిష్ సాధించారు. ప్రపంచ వేదికపై అభిరుచి, పట్టుదలకు ఇది నిదర్శనం" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# వాట్ ఏ జర్నీ...

## పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పూరీ జగన్నాథ్‌పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు. పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.





# నో కామెడీ.. ఓన్లీ సీరియస్.. రూట్ మార్చిన తరుణ్ భాస్కర్!

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ ఇప్పుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు సరదాగా సాగే యూత్ ఫుల్ కామెడీ సినిమాలతో అలరించిన ఆయన, ఇకపై తన రూట్ మార్చబోతున్నారు. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల స్ఫూర్తితో పక్కా సీరియస్ డ్రామాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఈ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కామెడీకి గుడ్ బై.. సీరియస్ డ్రామానే నా టార్గెట్:'పెళ్ళి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' వంటి సినిమాలతో యూత్ లో క్రేజ్ సంపాదించిన తరుణ్ భాస్కర్, ఇకపై తన కెరీర్‌లో కొత్త చాప్టర్ మొదలుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో కామెడీ పాళ్లు ఎక్కువ. కానీ, ఇకపై ఆ కామెడీని పక్కన పెట్టి 'సందీప్ రెడ్డి వంగా', 'ఆదిత్య ధర్' వంటి దర్శకుల శైలిలో పవర్‌ఫుల్ అండ్ సీరియస్ డ్రామాలను తెరకెక్కించాలనుకుంటున్నారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రేక్షకుల గుండెల్లో బలంగా నాటుకుపోయే కథల వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. అర్జున్ రెడ్డి లాంటి రా అండ్ రస్టిక్ సినిమాలు తనపై గట్టి ప్రభావం చూపాయని తరుణ్ స్వయంగా వెల్లడించారు. ూశ్రీంశీ =ముఎ – రాజమౌళిని చూసి ఆశ్చర్యపోతున్న టీం కమిట్ అయిన సినిమాలు పూర్తి కాగానే కొత్త అవతారం: ప్రస్తుతం తరుణ్ భాస్కర్ చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి పూర్తి కావడానికి దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. అయితే, ఒకసారి ఈ బాధ్యతలు తీరగానే, తన పంథాను పూర్తిగా మార్చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్యాప్‌లో ఆయన నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. మే 1న విడుదల కాబోతున్న 'గాయపడ్డ సింహం' చిత్రంలో ఆయన హీరోగా నటించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు చూసిన తరుణ్ భాస్కర్ వేరు, ఇకపై చూడబోయే వెర్షన్ వేరనే సంకేతాన్ని ఆయన క్లియర్ గా ఇచ్చేశారు.

# ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!



హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్షియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది. ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు -గెహ్రాయియాన్-, -పద్మావత్- వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది. -పుష్ప- వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? -మైసా- వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది.

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి – దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.

